GHMC hmda Growing Global TS-bPASS

MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com



వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,

SRI SWAMI ASSOCIATES
ARCHITECTS • ENGINEERS • SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissons, LRS, BRS, Tax Assesments

Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.

GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions

H.No. 11-5-565, Bhagya Laxmi Towers,
Opp: GHMC Circle Office,
Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595



# క్రైమ్ THE మిర్రర్®

Voice of Anti Corruption

తెలంగాణ జిల్లాలు

బుధవారం 28 -05-2024 | పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్


## ఐపిఎల్ బెట్టింగ్‌కి పాల్పతున్న

# ముఠా గుట్టు రట్టు



- వల పన్ని పట్టుకున్న హత్నూర పోలీసులు
- ఎస్ ఆర్ పామ్ హౌస్ లో ఆన్లైన్ బెట్టింగులకు పాల్పడుతున్న ముఠాకు చెక్
- పోలీసుల అదుపులో 9 మంది నిందితులు
- రూ. 5590, ల్యాప్‌టాప్, స్మార్ట్ టివి, 13 మొబైల్ ఫోన్లు, 5 కార్లను సీజ్
- ఐపిఎల్ బెట్టింగులకు పాల్పడితే కఠిన చర్యలు ఎస్సై శ్రీధర్ రెడ్డి

9లో



2లో

## పడాబడిన సమాచార హక్కు చట్టం బోర్డులు..

మర్రిగూడ(క్రైమ్ మిర్రర్):

పారదర్శకత జవాబుదారితనానికి ఊపిరి పోసే సమాచార హక్కు చట్టం నియమాలను తుంగలో తొక్కుతున్నారు కొంతమంది ప్రభుత్వ అధికారులు.. చట్టం గురించి ప్రజలకు అవగాహన కల్పించే కార్యక్రమాలలో, అధికారుల పాత్ర శూన్యమనే చెప్పుకోవాలి.. ఈ చట్టంపై కొంతమంది అధికారులకు సైతం అవగాహన లేకపోవడం కోసమేరుపు.. ఇది ఇలా ఉండగా మర్రిగూడ మండలంలో, ప్రభుత్వ కార్యాలయాలలో బయట బహిర్గతంగా కనపడాల్సిన, సమాచార బోర్డులు మార్పులకు నోచుకోలేదనే చెప్పుకోవాలి.. ఏండ్ల తరబడి ఆ బోర్డులలో ఎలాంటి చేర్పులు మార్పులు లేకుండానే,

## ప్రాధాన్యత కార్యక్రమాల అమలులో

# కలెక్టర్‌లు కీలక పాత్ర పోషించాలి

- పేదలకు చుట్టంలా భూ భారతి చట్టం పని చేస్తుంది
- ధాన్యం కొనుగోలు వివరాలు ఎప్పటికప్పుడు మీడియాకు అందించాలి
- అసత్య ప్రచారాలు చేసే వారిపై కఠినంగా వ్యవహరించాలి
- మండలాల్లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం ధరల నియంత్రణ కమిటీ ఏర్పాటు
- ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులకు టోకెన్ ద్వారా ఉచిత ఇసుక సరఫరా
- జూన్ 3 నుండి జూన్ 20 వరకు అన్ని మండలాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించాలి
- నకిలీ విత్తనాల అమ్మే వారి పై పీడీ యాక్ట్ నమోదు చేయాలి

9లో

# సుపరిపాలనకు స్ఫూర్తి అహల్యబాయి జీవితం.



**పెగడపల్లి:** పుణ్యశ్లోక, రాజమాత రాణి అహల్యాబాయి హోల్కర్ గారి 28 ఏళ్ల పరిపాలన కాలం స్వర్ణయుగం లాంటిదని అన్నివర్గాల ప్రజలకు అందుబాటులో ఉన్న కులవృత్తులను చేసుకోవడానికి అన్ని రకాలుగా ప్రోత్సాహకాలు ఇచ్చి కులవృత్తులను, చేతి వృత్తులను ప్రోత్సహించిందని అహల్యాబాయి హోల్కర్ జన్మదిన వేడుకల కమిటీ జిల్లా కన్వీనర్ బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మద్దిపెల్లి సత్యమ్ పేర్కొన్నారు. బతికెపెల్లిలో చేనేత వస్త్రాలు తయారు చేస్తున్న కార్మికులను కలిసి వస్త్రాలు తయారుచేసే విధానాన్ని పరిశీలించారు. రెండు వందల డెబ్బై సంవత్సరాల క్రితమే రాణి అహల్యాబాయి తన ఏలుబడిలో ఉన్న రాజ్యంలోని మహేశ్వరం వద్ద వస్త్ర పరిశ్రమలను నెలకొల్పి చేనేత వృత్తిని ప్రోత్సహించినదని ఆకాలంలోనే బంగారు, వెండితో జరి, పట్టు చీరలు తయారుచేశారని ఆచీరలు మహేశ్వరం చీరలుగా ఎంతో ప్రాచుర్యం పొంది విదేశాలకు సైతం ఎగుమతి చేశారని అన్నారు.రాణి అహల్యాబాయి నిత్యం ప్రజాక్షేత్రంలో పర్యటించి రోజుకొక్క చేతివృత్తుల వారితో, కులవృత్తుల వారితో విడివిడిగా సమావేశమయి వారి సమస్యలకు పరిష్కారం చూపేవారని అంతేకాకుండ వారితో కుల, మత, వర్ణ, లింగ భేదం లేకుండా సహపంక్తి భోజనాలు కూడా చేసేవారని అందుకే ఆమెను రాజమాత అని పిలిచేవారని అన్నారు. ఎలాంటి నేలల్లో ఎలాంటి పంటలు వేయాలి రైతులకు ఎంతమేరకు రాయితీ ఇవ్వాలో అని నిర్ణయించి వ్యవసాయ రంగాన్ని ప్రోత్సహించిందని తెలిపారు. అహల్య బాయి గారియొక్క పాలనను స్ఫూర్తిగా తీసుకొని నేడు నరేంద్రమోదీ పరిపాలన కొనసాగిస్తున్నారని అందుకే చేతి వృత్తులను, కులవృత్తులను ప్రోత్సహించడానికి విశ్వకర్మ యోజన పథకం, ఆత్మ నిర్భర్ భారత్,మేక్ ఇండియా, మేడ్ ఇండియా, స్కిల్ ఇండియా ద్వారా పారిశ్రామిక రంగాన్ని ప్రోత్సహిస్తూ ప్రపంచ ఆర్థికవ్యవస్థలో 11వ స్థానంలో ఉన్న భారతదేశాన్ని 4వ స్థానానికి తీసుకువచ్చి అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని దేశంలో ప్రాథమిక రంగం అయిన వ్యవసాయ రంగాన్ని ప్రోత్సహిస్తూ ఎరువులపై వేలకోట్లు రాయితీలు ఇచ్చి పెట్టుబడి సాయంగా ఏడాదికి ఎకరాకు కిసాన్ సమ్మాన్ నిధి ద్వారా అరువేల రూపాయలు ఇచ్చి రైతును రాజును చేయాలనే దృఢ సంకల్పంతో అహల్యాబాయి,అంబెద్కర్ గార్ల ఆలోచనలకు అనుగుణంగా అంత్యోదయ అనే మూల సిద్ధాంతంతో నరేంద్రమోదీ పరిపాలన కొనసాగిస్తున్నారని అందుకే పదకొండేళ్ల పాలనలో 18వేల ఆదివాసీ గ్రామాలకు, తండాలకు ప్రాథమిక సౌకర్యాలు కల్పించారని అన్నారు.అనంతరం చేనేత కార్మికులకు సన్మానం చేశారు. ఈకార్యక్రమంలో కమిటీ సభ్యులు సాంబారి కళావతి, దురిశెట్టి మమత, బిజెపి మండల అధ్యక్షులు పల్లె మోహన్ రెడ్డి, మండల సీనియర్ నాయకులు గంగుల కొమురెల్లి, చింతకింది అనసూయ, తోడేటి గట్టయ్య, షేర్ అంజన్న,సంకిటి రవీందర్ రెడ్డి,వరద రాము, కదారి జనార్దన్,పెంట నరేందర్, కొత్తూరి బాబు,తడగొండ అంజన్న, శ్రీనివాస్,మంద భీమయ్య,సాయిల్ల తిరుపతి, మన్నె రమేష్,కోట మల్లేష్, చింతకింది కిషోర్, కాకాల సతీష్,నునుగొప్పుల కనికేష్ నేదరి సాయికృష్ణ, కన్నం పవన్ కుమార్, పాతోజి శ్రీరామ్, లేంకల లింగయ్య,ఐతరవేని అనిల్,నిఖిల్ గౌడ్, కమటం లక్ష్మణ్,పెద్ది బీరయ్య,పోరెడ్డి మల్లేష్,చేపూరి సురేష్, మార్కొండ రాజయ్య తదితరులు పాల్గొన్నారు..



# బాలానగర్ లో ఎక్సైజ్, ఎన్ఫోర్స్మెంట్ అధికారుల దాడులు

**రూ. 4.30 లక్షల విలువగల కొకైన్, కుష్ గంజాయి స్వాధీనం**

**డ్రగ్స్ అమ్మిన, వాడినా చట్టరీత్యా నేరం**

**అసిస్టెంట్ కమిషనర్ కిషన్**

**బాలానగర్, మే 27 (క్రైమ్ మిర్రర్) :** బాలానగర్ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎన్ఫోర్స్మెంట్ అధికారులు దాడులు నిర్వహించారు. దీనిలో భాగంగా అక్రమంగా నిషేధిత మత్తు పదార్థాలను అమ్ముతున్న కరణ్ పరమార్(32) అనే వ్యక్తిని అదుపులోకి తీసుకున్నట్లు అసిస్టెంట్ కమిషనర్ కిషన్ వెల్లడించారు. పక్క సమాచారంతో ఎక్సైజ్ సూపర్డెంట్ జీవన్ కిరణ్ ఆధ్వర్యంలో ఈ దాడులు చేపట్టినట్లు వారు పేర్కొన్నారు. నిందితుడి వద్ద నుండి 19.36 గ్రాముల కొకైన్ తో పాటు 6.77 గ్రాముల కుష్ గంజాయి, 55 వేల రూపాయల నగదు ఐఫోన్ ను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. నిందితుడు కరణ్ పరమార్ గోవాకు చెందిన సంతోష్ జావిద్ నుండి కొరియర్ ద్వారా ఈ మత్తు పదార్థాలను తెప్పించుకొని నగరంలో విక్రయిస్తున్నట్లు గుర్తించామని అన్నారు. ఇలాంటి వాటి పట్ల ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండాలని ఎటువంటి సమాచారం తెలిసిన తమకు తెలియజేయాలని విజ్ఞప్తి చేశారు. డ్రగ్స్ అమ్మిన వాడిన చట్టరీత్యా నేరమని వారు తెలిపారు. సీజ్ చేసిన వీటి విలువ మొత్తం 4 లక్షల 30 వేల రూపాయలు ఉంటుందని అంచనా వేశారు.

# పుట్టినింటికి దూరమయ్యాను అత్తగారింట్లో అడుగు పెట్టించండి



**సంస్థాన్ నారాయణపుర్, మే 27(క్రైమ్ మిర్రర్):** చిన్నతనంలోనే అమ్మా నాన్నను కోల్పోయి అనాధగా మారిన యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపుర్ మండలంలోని సభావత్ తండా గ్రామానికి చెందిన మెగావత్ సంగీత తల్లిదండ్రులు దేవ్.జి,సరోజ చిన్నతనంలోనే అనారోగ్యంతో మరణించడం జరిగింది. అప్పటినుండి ఇప్పటివరకు సంగీత ఆర్థిక సహాయా సహకారాలతో అనాధగా మారి ఆశ్రమంలో విద్యను అభ్యసించి నేడు ఎదో ఒక కొలువుకోసం ప్రయత్నాలు చేస్తూ ఉన్నది.ఆ గిరిజన బిడ్డ పెళ్లి కుదిరే సమయానికి పెళ్లి ఖర్చులకు డబ్బులు లేని నిరుపేద కావడంతో ఆర్థిక సహాయల కోసం ఎదురు చూస్తూ ఉన్నది.సంగీత మాట్లాడుతూ ఎలక్షన్ సమయాలలో లక్షలు లక్షలు ఖర్చులు చేసే రాజకీయ నాయకులు నాలాంటి ఆడబిడ్డ పెళ్లికి మీలాంటి వారి సహాయ సహకారాలు అందిస్తే నేను చిన్నప్పుడే పుట్టినింటికి దూరమయ్యాను. మీరు సహాయం చేస్తే అత్తగారింట్లో అడుగుపెట్టి అనాధ అనే పదాన్ని తీసేయొచ్చని వేడుకుంటున్నాను.నా పెళ్లి కూడా ఈనెల 31వ తేదీన వివాహం జరగబోతుంది సమయం కూడా లేనియెడన నా పెళ్ళికి తమ శక్తి కొలది హార్దిక సహాయ సహకారాలు అందించగలరని మనవి చేస్తూ వేడుకుంటున్న.

# కార్యదర్శులపై మునుగోడు ఇంచార్జీ ఎంపిడిఓ వేధింపులు మానుకోవాలి

**మునుగోడు క్రైమ్ మిర్రర్ :** మునుగోడు మండలములో వివిధ గ్రామాల్లో పనిచేస్తున్న కార్యదర్శులపై మునుగోడు ఇంచార్జీ ఎంపిడిఓ విజయభాస్కర్ వేధింపులు మానుకోవాలి అని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బోలుగురి నరసింహ, రైతు సంఘం జిల్లా కార్యదర్శి గురజ రామచంద్రం డిమాండ్ చేశారు..మండల కేంద్రంలోని సీపీఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ..గ్రామాల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్న ఎస్సీ ఎస్టీ బీసీ వెనుకబడిన సామాజిక వర్గాలకు చెందిన కార్యదర్శులపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతూ, గ్రేడ్ లుగా విభజించి ఇతర మండలాలకు బదిలీ చేయడం కోసం ఉన్నత అధికారులకు సిఫార్సులు చేయడం సరైన పద్ధతి కాదని మండిపడ్డారు..చిన్నపాటి ఉద్యోగులమీద వేధింపులు మానుకోవాలి డిమాండ్ చేశారు.. మండల కార్యదర్శి చాపల శ్రీను, గోస్కొండ లింగయ్య, ఉప్పు నూతల రమేష్, దుబ్బ వెంకన్న, ఎండి జానీ ,కురుమూర్తి ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.







# పడాబడిన సమాచార హక్కు చట్టం బోర్డులు..

కొన్ని సంవత్సరాల క్రితం రాయబడిన అధికారుల పేర్లే, ప్రభుత్వ కార్యాలయాలలో దర్శనమిస్తున్నాయి.. సమాచారం కోరుతూ ధరఖాస్తు ఇవ్వాల్సిన పౌర సమాచార అధికారి ఎవరు, అధనపు పౌర సమాచార అధికారి ఎవరు, అప్పిలేట్ అధికారి, వారి ఫోన్ నెంబర్ లు ఏంటనేది మండలంలో రహస్యంగా మారింది.. గోడలకు వెలిసిపోయిన బోర్డులను చూస్తే అధికారుల నిర్లక్ష్యం నిలువెత్తున కనపడుతుందనే చెప్పుకోవాలి.. ఆర్టిఐ చట్టం పటిష్టమైన పద్దతిలో అమలు జరిగినప్పుడే అవినీతి రూపు లేకుండా పోతుందంటున్నారు అనుభవజ్ఞులు..అధికారులు స్పందించి చర్యలు తీసుకుంటారా లేక సమస్యను గాలికి వదిలేస్తారా అనే అంశాన్ని చూడాల్సి ఉంది..

# పెండింగ్ వేతనాల విడుదల కోసం, ఉపాధి చట్ట రక్షణ కోసం ఈ నెల 30న నిర్వహిస్తున్న కలెక్టరేట్ ధర్నాను జయప్రదం చేయండి

తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం



**భువనగిరి క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా జాతీయ గ్రామీణ ఉపాధి హామీ కార్మికులకు రావాల్సిన పెండింగ్ వేతనాలను వెంటనే విడుదల చేయాలని, ఉపాధి హామీ చట్ట రక్షణ కోసం ఈ నెల 30న జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధర్నాలో ఉపాధి హామీ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పల్లెర్ల అంజయ్య, జిల్లా సహాయ కార్యదర్శి కూకుట్ల చొక్కాకుమారి పిలుపునిచ్చారు. మంగళవారం భువనగిరి మండల పరిధిలోని ముత్తిరెడ్డిగూడెం గ్రామంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పని ప్రదేశానికి వెళ్లి కార్మికులతో కలిసి ధర్నా జయప్రదం కోరుతూ కరపత్రమును ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత జనవరి నుండి నూతన జాబు కార్డులు ఇవ్వకపోవడంతో అనేకమంది వ్యవసాయ కూలీలు, పేదలు ఉపాధి హామీ పథకంలో పనిచేసే పరిస్థితి లేదని ఇప్పటికైనా ప్రభుత్వం దరఖాస్తు చేసుకున్న ప్రతి వారికి నూతన జాబు కాడ ఇవ్వాలని డిమాండ్ చేశారు. చట్టంలో వారం వారం డబ్బులు చెల్లించాలని ఉన్న నెల రోజులకు ఒక్క సారి డబ్బులు ఇస్తే కూలీల కుటుంబాలు ఏమి తిని బతకాలని వారు ప్రశ్నించారు. ఇప్పటికైనా వారం వారం డబ్బులు చెల్లించాలని, 200 రోజుల పని దినాలు కల్పించాలని, రోజు కూలీ 600 రూపాయలు ఇవ్వాలని, పని ప్రదేశంలో మౌలిక వసతులు కల్పించాలని, గ్రామపంచాయతీ ద్వారా ఉపాధి కార్మికులకు తాగడానికి నీళ్లు అందించాలని, ప్రమాద బీమా 10 లక్షల రూపాయలు ఇవ్వాలని, ఫీల్డ్ అసిస్టెంట్ల సమస్యలను పరిష్కరించి పెండింగ్ పోస్టులను భర్తీ చేయాలని కోరుతూ ఈ నెల 30న నిర్వహిస్తున్న ధర్నాలలో ఉపాధి హామీ కార్మికులు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొని జయప్రదం చేయాలని అంజయ్య, చొక్కాకుమారి కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు, ఉపాధి హామీ కార్మికులు పుల్లెల శ్రీలత, మెరుగు లక్ష్మమ్మ, గజ్జి కవిత, దేశెట్టి పద్మ, మెరుగు స్వాతి, కొండమడుగు మడుగు పద్మ, కొండమడుగు కావ్య , పుల్లెల సంతోష, గజ్జి పద్మ, పల్లెర్ల ప్రమీల, అంది మనమ్మ, కొండ భాలమని, బొడ్డు ధనలక్ష్మీ, దొమ్మాటి శంకరమ్మ, గడ్డం అంజమ్మ తదితరులు పాల్గొన్నారు.

# సీ.ఎం.రిలీఫ్ ఫండ్ తో ఎంతో మంది పేదలకు లబ్ది: సుదీర్ రెడ్డి




**క్రైమ్ మిర్రర్ ఎల్బీనగర్:** బాధితురాలు రాధకు 1,50,000 రూపాయల ఎల్.ఓ.సీ. నీ ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుదీర్ రెడ్డి అందచేశారు.చైతన్యపురి డివిజన్ పరిధిలోని సాయినగర్ కు చెందిన రాధ కిడ్నీలకు సంబంధించిన పలు సమస్యలతో బాధపడుతున్న నేపథ్యంలో వారి యొక్క ఆర్థిక స్థితులు బాగలేక వారి కుటుంబసభ్యులు ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుదీర్ రెడ్డి ని సంప్రదించారు. వెంటనే స్పందించిన సుదీర్ రెడ్డి అట్టి ఆపరేషన్ కు కావలసిన డబ్బుల వివరాలను ముఖ్యమంత్రి సహాయనిదికి దరఖాస్తు చేయడం జరిగింది. దానికి గాను వారికి 1,50,000 ఎల్.ఓ.సీ. చెక్కు మంజూరు కావడం జరిగింది. ఈ సందర్భంగా సుదీర్ రెడ్డి మాట్లాడుతూ పేదల ఆరోగ్య పరిరక్షణకు సీ.యం. సహాయనిధి ఎంతగానో దోహదపడుతుంది అని అన్నారు. ఈ పథకం పేదలకు ఓ వరం లాంటిది అని అన్నారు. పేద ప్రజలకు నాణ్యమైన అధునాతన వైద్య సేవలను పొందేందుకు సీ.ఎం. సహాయనిది అండగా ఉంటుంది అని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో సింగిరెడ్డి వేణుగోపాల్ రెడ్డి పాల్గొన్నారు.

# జర్నలిస్టులకు ఇందిరమ్మ గృహ పథకంలో ప్రాధాన్యత కల్పించాలి

తెలంగాణ జర్నలిస్టు యూనియన్ జిల్లా అధ్యక్షులు శానూర్ బాబా



**భువనగిరి క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇందిరమ్మ గృహ పథకంలో జర్నలిస్టులకు ప్రథమ ప్రాధాన్యత కల్పించాలని తెలంగాణ జర్నలిస్టు యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ బాబా అన్నారు. మంగళవారం రోజున జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకము మరియు రాజీవ్ యువ వికాస్ పథకంలో జర్నలిస్టులకు ప్రాధాన్యత కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. జర్నలిస్టులు అద్దె ఇండ్లలో ఉంటూ జీవనం సాగిస్తున్నారని,ప్రజా సమస్యలపై నిరంతరం ఎప్పటికప్పుడు ప్రజలకు ప్రభుత్వానికి వారదులుగా పనిచేస్తున్న జర్నలిస్టులకు ప్రభుత్వం కల్పిస్తున్న పలు పథకాల్లో ప్రాధాన్యత కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జర్నలిస్టు యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి గోపరాజు వెంకన్న,రాష్ట్ర నాయకులు సుక్క అశోక్,జిల్లా ఉపాధ్యక్షులు షేక్.రషీద్ మరియు జిల్లా కార్యవర్గ సభ్యులు జి శ్రీనివాస్ పాల్గొన్నారు.

# ఆర్యవైశ్య మహా సంఘం ఆధ్వర్యంలో అమావాస్య భోజనాలు

**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో మంగళవారం ఆర్యవైశ్య మహాసభ సంఘం ఆధ్వర్యంలో అమావాస్య భోజనాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆర్టీసీ డిపో మేనేజర్ సుభాషిని పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ సుభాషిని మాట్లాడుతూ.. ఆర్యవైశ్యులు దాన కార్యక్రమంలో ముందు ఉంటారు.. పేదలకు అమావాస్య రోజున భోజనాలు ఏర్పాటు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ పట్టణ అధ్యక్షుడు వాస శేఖర్, ప్రధాన కార్యదర్శి సంబు ముత్యాలు, కోశాధికారి జూలూరి వీరేష్, ఉపాధ్యక్షుడు దొంతు శ్రీనివాసులు, ఆర్గనైజింగ్ కార్యదర్శులు కొండూరు కృష్ణయ్య, గార్లపాటి శ్రీనివాసులు, యువజన విభాగం అధ్యక్షుడు సంబు తరుణ్, కోశాధికారి గుండల రేవంత్, ఆర్గనైజింగ్ కార్యదర్శి నితిన్, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ సభ్యులు, డిగాడిగేటర్ అసోసియేషన్ సభ్యులు, ఆర్యవైశ్య సంఘం సభ్యులు పాల్గొన్నారు.



# మీడియా అకాడమీ ఆధ్వర్యంలో జర్నలిస్టులకు శిక్షణ తరగతులు

జూన్ 9, 10 తేదీలలో రెండు రోజుల శిక్షణ | జిల్లా జర్నలిస్టులు సద్వినియోగం చేసుకోవాలి | విజ్ఞప్తి చేసిన జిల్లా కమిటీ




**కూకట్ పల్లి, మే 27 (క్రైమ్ మిర్రర్) :** మేడ్చల్ జిల్లా జర్నలిస్టులకు తెలంగాణ మీడియా అకాడమీ ఆధ్వర్యంలో శిక్షణ తరగతులు ఏర్పాటు చేయాలని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం మేడ్చల్ జిల్లా శాఖ కోరింది. ఈ మేరకు మీడియా అకాడమీ చైర్మన్ కే శ్రీనివాస్ రెడ్డి కి సంఘం జిల్లా అధ్యక్షుడు గడ్డమీది బాలరాజు, కార్యదర్శి వెంకట్రామిరెడ్డి లు వినతిపత్రం అందజేశారు. జూన్ 9, 10 వ తేదీలలో శిక్షణ తరగతులు నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలోని 50 మంది జర్నలిస్టులకు నాంపల్లిలోని మీడియా అకాడమీ భవనంలో శిక్షణా తరగతులు ఏర్పాటు చేస్తామని తెలిపారు. రెండు రోజులపాటు ఉదయం నుంచి సాయంత్రం వరకు పలువురు ప్రొఫెసర్లతో, సీనియర్ జర్నలిస్టులతో తరగతులు జరుగుతాయని అన్నారు. ఉదయం బ్రేక్ ఫాస్ట్, మధ్యాహ్నం భోజనాలను మీడియా అకాడమీ ఏర్పాటు చేస్తుందని స్పష్టం చేశారు. రెండు రోజులు శిక్షణ పొందిన వారికి మీడియాకాడమీ ఆధ్వర్యంలో సర్టిఫికెట్లను కూడా అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి అధ్యక్షులు ఎంఏ కరీం, ఉప్పల్ నియోజకవర్గం యూనియన్ అధ్యక్షులు మహేందర్ రెడ్డి, సీనియర్ జర్నలిస్టులు తిరుపతి రెడ్డి, నరోత్తం రెడ్డిలు పాల్గొన్నారు.



## దాతృత్వం చాటుకున్న డా.ర్యాకల శ్రీనివాస్

**భువనగిరి క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలంలోని తాజ్పూర్ గ్రామానికి చెందిన పారిశుధ్య కార్మికుడు పల్లెపాటి యాదగిరి ప్రమాదవశాత్తు కింద పడడంతో తలకు బలమైన గాయం కావడం జరిగింది. హైదరాబాదులో చికిత్స పొందుతున్న యాదగిరిని పరామర్శించి వైద్య ఖర్చుల నిమిత్తం 10వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేసిన బిఆర్ఎస్ పార్టీ జిల్లా యువ నాయకుడు, డాక్టర్ ర్యాకల శ్రీనివాస్. భవిష్యత్తులో ఆ కుటుంబానికి అండగా ఉంటాను తెలిపారు.

## గర్భిణీ స్త్రీలకు మెడికల్ కిట్ల పంపిణీ




**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** వెల్దండ మండలం పోతేపల్లి గ్రామంలో మంగళవారం ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ ఆధ్వర్యంలో గర్భిణీ స్త్రీలకు మెడికల్ కిట్లను బిఆర్ఎస్ యువ నాయకుడు తగుల కొండల్ యాదవ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కొండల్ యాదవ్ మాట్లాడుతూ.. గర్భిణీ స్త్రీల ఆరోగ్యమే ముఖ్యమని, తల్లి ఆరోగ్యంగా ఉంటేనే బిడ్డ క్షేమంగా ఉంటుందన్నారు. ఉప్పల వెంకటేష్ సేవలు మరువలేమన్నారు. ఉమ్మడి పోతేపల్లి గ్రామపంచాయతీలో మెడికల్ కిట్లను ఇతను గర్భిణీ స్త్రీలకు పంపిణీ చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు సాయి యాదవ్, కొమ్ము చిన్నవెంకటయ్య, తాండ్ర శీను, పిరపాక లింగమయ్య, ఎర్రోళ్ల సైదులు, ఒగ్గు మార్కండేయ, ఉడుత బాలస్వామి, ఎగిరిశెట్టి శివ, కొమ్ము వెంకటయ్య, గర్భిణీ స్త్రీలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సునీల్ యాదవ్ జన్మదిన వేడుకలు

**ముఖ్యఅతిథిగా హాజరై శుభాకాంక్షలు తెలియజేసిన బండి రమేష్**




**కూకట్ పల్లి, మే 27 (క్రైమ్ మిర్రర్) :** ఎన్ ఎస్ యు ఐ యూత్ కాంగ్రెస్ నాయకులు సునీల్ యాదవ్ పుట్టినరోజు వేడుకలు మూసాపేటలోని ఆయన నివాసంలో మంగళవారం ఘనంగా జరిగాయి. ఈ వేడుకకు కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ ముఖ్యఅతిథిగా హాజరై పుష్పగుచ్చం అందించి, శాలువాతో సత్కరించి, కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ ఆయురారోగ్య, ఐశ్వర్యాలతో వర్ధిల్లాలని పార్టీలో క్రమశిక్షణగా ఉంటూ మరెన్నో ఉన్నత పదవులు సాధించాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో సూరస్ తివారి, నాగిరెడ్డి, పుష్ప రెడ్డి, గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, రాఘవేంద్ర, సతీష్ గౌడ్, వేణు, రమణ, సచిన్, కిట్టు, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

# కూలీల వేతన బకాయిలు విడుదల చేయాలి, పట్టణ పేదలకు ఉపాధి పని పెట్టాలి

- ఉపాధి హామీ చట్ట రక్షణ కోసం ఈనెల 30న కలెక్టరేట్ ఎదుట నిర్వహిస్తున్న ధర్నాను జయప్రదం చేయండి
- తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ

**రాజపేట, మే 27(క్రైమ్ మిర్రర్):** జాతీయ గ్రామీణ ఉపాధి హామీ కూలీల వేతన బకాయిలు విడుదల చేయాలనీ, పట్టణ పేదలకు ఉపాధి పనిని కల్పించాలని, రోజు కూలీ రూ. 600 ఇవ్వాలని, 200 రోజుల పని దినాలు కల్పించాలని ఈనెల 30న కలెక్టర్ కార్యాలయం ఎదుట నిర్వహిస్తున్న ధర్నాను ఉపాధి హామీ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలనీ తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ్మా పిలుపునిచ్చారు. మంగళవారం రాజపేట మండల పరిధిలోని సింగారం గ్రామంలోని జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పని ప్రదేశాన్ని సందర్శించి కూలీలతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్న అనంతరం నర్సింహ పాల్గొని మాట్లాడుతూ పోరాటాల ఫలితంగా వచ్చిన జాతీయ గ్రామీణ ఉపాధి చట్టాన్ని కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ఎత్తివేయాలని చూస్తుందని అన్నారు. ఉపాధి హామీలో కొత్త కొత్త జీవోలు, రూల్స్ తెచ్చి కార్మికులను ఇబ్బంది పెడుతున్నారని అన్నారు. చట్టంలో దరఖాస్తు చేసుకున్న వారికి కొత్త జాబ్ కార్డులు, భార్యాభర్తలకు గడ్డపార, తట్ట, పార, కొడవలి, గొడ్డలి వంటి పనిముట్లు ఇవ్వాలని ఉన్న ఇవ్వడంలేదని వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. గతంలో పని దగ్గర త్రాగునీరు, నీడకు టెంట్, మెడికల్ కిట్టు వంటి సౌకర్యాలు కల్పించి నట్లే ఇప్పుడు కూడా అమలు చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చట్టంలో ఉన్నట్టు సమ్మర్ అలవెన్సు, నాలుగు కిలోమీటర్ల దూరం దాటితే లోకల్ ఆటో చార్జీలు ఇవ్వాలని కోరారు. ఆధార్ కార్డుతో లింకు, ఆన్లైన్ పేమెంట్ చెల్లింపులు, కొలతలు ఆధారంగా వేతనాలు ఇచ్చే పద్ధతి రద్దు చేయాలని, ఫీల్డ్ అసిస్టెంట్లకు పెండింగ్



వేతనాలు ఇచ్చి పర్మనెంట్ చేసి జీతాలు పెంచాలి నర్సింహ కోరారు. తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు జూకంటి పౌల్ మాట్లాడుతూ వాచర్లను, సీనియర్ మెట్లను ప్రత్యేకంగా గుర్తించాలని, అర్హత ఉంటే ఫీల్డ్ అసిస్టెంట్లు కూడా గుర్తించాలని డిమాండ్ చేశారు. సంవత్సరం మొత్తం పనులు కల్పించాని అన్నారు. పని ప్రదేశంలో ప్రమాదాలు జరిగితే ఉచిత వైద్యంతో పాటు, చనిపోతే 10లక్షల ఎక్స్ గ్రేషియా చెల్లించాని కోరుతూ ఈనెల 30న జరిగే ధర్నాకు ఉపాధి హామీ కూలీలు, పేదలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలనీ కోరారు. ఈ కార్యక్రమం తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి కటికల రామచంద్రం, ఫీల్డ్ అసిస్టెంట్ దంబడి కనకమ్మ, ఉపాధి హామీ కార్మికులు జాప మల్లేశం, ఎర్వ సబిత, బోనాల బాలలక్ష్మి, కోడేల పద్మ, ముచ్చనపల్లి మౌనిక, కటిక సంధ్య, జాప కృప , బొల్లు కవిత, బోనాల పద్మ, బోనాల అండాలు, వెంకటేష్, ఎర్ల బాల్ రెడ్డి, జాప అనీల్, నాగమణి, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# చాచా నెహ్రూ ఆదర్శ నేత.... పిల్లలు అంటే ఆయనకు ప్రాణం

- ఐక్యమత్యం కోసం పనిచేసిన ఆదర్శనేత చాచా నెహ్రూ
- కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి

**కూకట్ పల్లి, మే 27 (క్రైమ్ మిర్రర్) :** చాచా నెహ్రూ ఆదర్శ నాయకుడని ఆయన పాలనను ఆదర్శంగా తీసుకోవాల్సిన అవసరం ఉందని కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి అన్నారు. మంగళవారం ఆయన 61 వ వర్ధంతి సందర్భంగా చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత స్వతంత్ర గ్రామంలో చాచా నెహ్రూ కీలకంగా పాల్గొన్నారని అన్నారు. ప్రజల ఆదరాభిమానాలతో చాచా నెహ్రూను మహాత్మా గాంధీ భారత ప్రధానిగా ఎంపిక చేశారని కొనియాడారు. చాచా నెహ్రూ ను ఈ తరం రాజకీయ నేతలు ఆదర్శంగా తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. సామ్రాజ్యవాద బాధితులుగా (భారతదేశం ఒక వలస రాజ్యం) మనం ఐకమత్యంగా ఉండాలని భావించి, చైనీయులు సోదరులు)అనే మాటలలో నెహ్రూ తన భావాన్ని వ్యక్తం చేశారనీ అన్నారు. అభివృద్ధి చెందుతున్న దేశాలమధ్య సోదర భావం, ఐకమత్యానికి ఆయన అంకితం అయ్యారు. నెహ్రూ స్వాభావికంగా ఒక సామ్యవాద దేశం మరొక సామ్యవాద దేశం పై పోరుసల్పదని భావించారన్నారు. ఏ సందర్భంలో నైనా భారతదేశం చొరబడలేని మంచు గోడలైన హిమాలయాల వెనుక సురక్షితమని భావించారు. చైనా ఉద్దేశాలు, సైనిక సామర్థ్యాల ముందు రెండూ కూడా తప్పని తేలాయి. చైనా ఆక్రమించుకున్న వివాదాస్పద ప్రాంతాల్లో వారిని ఎదుర్కోవాలనే ఆలోచనను – "వారిని (చైనీయులను )బయటకు విసిరేయండి"–అనే జ్ఞప్తికి ఉంచుకోదగిన ప్రకటనలో సైన్యాన్ని ఆదేశించారు–చైనా ముందస్తు దాడిని ప్రారంభించిందన్నారు. పోరుగు దేశాలతో ఇవ్వాల్సిన మర్యాద ఇచ్చేవారు ఆ దేశం తోక ఆడిస్తే చూసి ఊరికనే వారు కాదని గుర్తు చేశారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు తమ్మినేని ప్రవీణ్ కుమార్, మేకల మైకెల్, ఫణీంద్ర కుమార్, అరవింద్ రెడ్డి, దేవ సహాయం, పొన్నం రజిత, యమునా, రామకృష్ణ రెడ్డి,గిరి నాయుడు, వెంకటేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# ఫతేనగర్ ఫ్లైఓవర్ ను వెంటనే పునర్నిర్మానం చేపట్టాలి

**సంచాలన్ భవన్ లో రైల్వే డివిజనల్ మేనేజర్ గోపాలకృష్ణ కు కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ వినతి**



**బాలానగర్, మే 27 (క్రైమ్ మిర్రర్):**కూకట్ పల్లి నియోజకవర్గం, ఫతే నగర్ డివిజన్ లాల్ బహదూర్ శాస్త్రి నగర్ లో సోమవారం ఫ్లై ఓవర్ నీ అనుకొని ఉన్న మెట్ల పై నుండి దిగే క్రమంలో ఇద్దరు వ్యక్తులు మెట్ల యొక్క స్లాబులు పెచ్చులు ఊడి గాయపడిన విషయం తెలిసిందే. మంగళవారం ఫతేనగర్ డివిజన్ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ హైడ్రా అధికారులకు, జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్ కి విషయం పై ఫిర్యాదు చేశారు. హైడ్రా అధికారులు ఫ్లైఓవర్ వద్దకు చేరుకొని కుంగి పోయి ఉన్న మెట్ల మార్గాన్ని కూల్చివేసే పనులను కార్పొరేటర్ దగ్గరుండి పర్యవేక్షించారు. అనంతరం ప్రకన ఉన్న ఎం ఎం టి ఎస్ రైల్వే స్టేషన్ కి వెళ్లడానికి దారి మూసి వేయడంతో రైల్వే ప్రయాణికులు మెట్రో రైల్ దిగిన తర్వాత ఫతేనగర్ కు వచ్చే దారి లేక మళ్ళీ ఫ్లైఓవర్ ఎక్కి నడుచుకుంటూ వెళ్లే క్రమంలో తరచుగా ఇటువంటి యాక్సిడెంట్లు జరుగుతున్నాయని ప్రజలు, బస్తివాసులు కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ దృష్టికి తీసుకొని వెళ్లారు. వెంటనే కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ స్థానికులని వెంటబెట్టుకొని సికింద్రాబాద్లోని సంచాలన్ భవన్లో రైల్వే డివిజనల్ మేనేజర్ సికింద్రాబాద్ జోన్ గోపాల కృష్ణ ని కలిసి వినతి పత్రం ఇచ్చి సమస్యను వివరించామని అన్నారు. అతి త్వరలో ఫతేనగర్ ఫ్లై ఓవర్ పై త్వరలో సానుకూల నిర్ణయం తీసుకుంటామని అధికారి హామీ ఇచ్చారు. అనంతరం కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆధ్వర్యంలో ఆనాటి మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ సహకారంతో ఫతేనగర్ ఫ్లైఓవర్ కి నిధుల మంజూరు తో పాటు రైల్వే అనుమతులకు రైల్వే ఫీజులు కూడా చెల్లించి కాంట్రాక్టర్ ని కూడా కేటాయించడం జరిగిందని అన్నారు. దానిలో భాగంగా ల్యాండ్ ఆక్టివేషన్ అవార్డు కూడా పాస్ చేపించామని, కాబట్టి ఇకనైనా ప్రభుత్వం శ్రద్ధ తీసుకొని భవన యజమానులకు వారి యొక్క రుసుము చెల్లించి త్వరగా ఫతేనగర్ ఫ్లై ఓవర్ పనులు ప్రారంభం అయ్యేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ పార్టీ అధ్యక్షులు కంచి బిక్షపతి, అఫ్జల్ ముజ్జు, బద్రి, శంకర్, సాగర్, కృష్ణ, బసవరాజు, అరుణ్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.



## మానవతా దృక్పథంతో మజ్జిగ పంపిణీ చేయడం అభినందనీయం

**ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్**

**కూకట్ పల్లి, మే 27 (క్రైమ్ మిర్రర్) :** వేసవిలో బాటసారుల ఉపశమనం కోసం మానవతా దృక్పథంతో మజ్జిగను పంపిణీ చేయడం అభినందనీయమని ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ అన్నారు. వేసవి కాలం సందర్భంగా కూకట్ పల్లి భాగ్యనగర్ కాలనీలోని కూకట్ పల్లి ఆంధ్రప్రభ విలేకరి దాసరి రాహుల్ ప్రదీప్ వారి కార్యాలయం వద్ద ఉచిత మజ్జిగ పంపిణీ కార్యక్రమం గత నెల రోజులుగా వారి అమ్మా, నాన్న అయిన దాసరి శ్రీనివాస్ రావు, మైనేని ప్రసన్న జ్ఞాపకార్థం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా మంగళవారం నిర్వహించిన ఈ కార్యక్రమానికి ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ హాజరై మజ్జిగ, అరటి పండ్లు ను పంపిణీ చేశారు. వారితోపాటు పి ఎల్ ప్రసాద్, పోశెట్టి గౌడ్, కాశీనాథ్ యాదవ్ పాల్గొన్నారు, ఈ కార్యక్రమానికి కాలనీవాసులు, వ్యాపార సముదాయంలో పనిచేసేవారు, ఆటో డ్రైవర్లు, ప్రయాణికులు ప్రతి రోజు 700 నుంచి 900 వందల మంది వరకు మజ్జిగను సేవిస్తున్నారు. ఎండలు తీవ్రత పెరిగిన నేపథ్యంలో ప్రయాణికులు మజ్జిగ సేవించి ఉపశమనం పొందుతున్నారు, "మానవ సేవే మాధవ సేవ" మానవత దుక్పథంతో వేసవి పొడవునా మజ్జిగ పంపిణీ చేస్తున్న రాహుల్ ప్రదీప్ ను వారి స్నేహితులు తెల్ల హరికృష్ణ, బుల్లెట్ రవి, రాకేష్, టెన్ టీవీ హరి, అర్జున్, రవీందర్, మహేష్, మారుతి, అనిల్, శంకరయ్య తదితరులను ఈ సందర్భంగా పలువురు వారిని అభినందించారు.

## ఫతేనగర్ ఫ్లైఓవర్ నాణ్యత పై అధికారులతో చర్చించిన బండి రమేష్

**కూకట్ పల్లి, మే 27 (క్రైమ్ మిర్రర్) :**కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలోని ఫతేనగర్ రైల్వే స్టేషన్ దగ్గరలోని ఫ్లైఓవర్ స్టెప్స్ సోమవారం సాయంత్రం ఒకసారిగా కుప్ప కూలిపోయాయి. ఈ ఘటనలో ముగ్గురు వ్యక్తులు తీవ్రంగా గాయపడ్డారు. వీరిని స్థానికులు చికిత్స కోసం గాంధీ ఆసుపత్రికి తరలించారు. కాగా ఘటనా స్థలాన్ని కూకట్ పల్లి నియోజకవర్గ ఇన్చార్జి బండి రమేష్ మంగళవారం ఉదయం పరిశీలించారు. ఘటనకు సంబంధించిన వివరాలను స్థానిక నాయకులను అడిగి తెలుసుకున్నారు. సంబంధిత అధికారులతో ఈ విషయమై మాట్లాడారు. బాధితులకు చికిత్స కోసం తగిన సహాయం వెంటనే అందించవలసిందిగా సూచించారు. ఈ వంతెన నాణ్యత, మెట్ల పునర్నిర్మాణం పైన అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ ఈ బ్రిడ్జి పనులు చేయాలంటే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో చేయాల్సి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సూరజ్ తివారి, నాగిరెడ్డి, పుష్ప రెడ్డి, గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, కుక్కల రమేష్, యూసఫ్, బాకీ, అరుణ్, కిట్టు, హమీద్, ఎజాజ్, శ్రీను, రాజ పటేల్, చంద్రశేఖర్, మధు, రమణ, భరత్, బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు.




## ఆలయానికి హనుమాన్ భక్త బృందం స్వాముల విరాళం

**కూకట్ పల్లి, మే 27 (క్రైమ్ మిర్రర్) :**కూకట్ పల్లి డివిజన్ పాపిరెడ్డి నగర్ లోని శ్రీశ్రీశ్రీ వీరాంజనేయ శివాలయంలో మండల, అర్ధమండల, పాము మండల హనుమాన్ దీక్షలు పాటించిన హనుమాన్ భక్త బృందం స్వాములు ఆలయ అభివృద్ధి కోసం 18,000 రూపాయలను విరాళంగా అందజేశారు. ప్రతి సంవత్సరం ఆలయ ప్రాంగణంలోని కమిటీ హాల్ లో స్వాములు దీక్ష చేసుకునేందుకు అన్ని వసతులను కల్పిస్తూ సహకరిస్తున్న బస్తీ వెల్ఫేర్ అసోసియేషన్, ఆలయ కమిటీ సభ్యులు, ఇతర నేతలకు స్వాములు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అనంతరం 18 వేల రూపాయల నగదును బస్తీ వెల్ఫేర్ సమక్షంలో ఆలయ కమిటీ అందజేశారు . ఈ సందర్భంగా చంద్రారెడ్డి మాట్లాడుతూ హనుమాన్ దీక్ష చేపట్టే స్వాములు ఆలయ అభివృద్ధి లో భాగస్వామ్యం పంచుకోవడం అభినందించదగ్గ విషయం అన్నారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ పేర్ని ధర్మారావు, బస్తి ప్రధాన కార్యదర్శి భగవంత రెడ్డి, కోశాధికారి నర్సింహులు ముదిరాజ్, సభ్యులు హనుమంత రెడ్డి, శంకర్ రెడ్డి, తాటి కిరణ్ కుమార్, బాల్ రెడ్డి లతో పాటుగా హనుమాన్ భక్త బృందం సభ్యులు పాల్గొన్నారు.



## శ్రీ దుర్గా దేవి విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమానికి సునీత మహేందర్ రెడ్డి, గద్వాల విజయలక్ష్మి ఆహ్వానించిన గాదె శివ చౌదరి





**కూకట్ పల్లి, మే 27 (క్రైమ్ మిర్రర్) :** కూకట్ పల్లి నియోజకవర్గం ఫతేనగర్ డివిజన్ పరిధిలోని దీన్ దయాల్ నగర్ కాలనీ లో నూతనంగా నిర్మించిన శ్రీ దుర్గా దేవి దేవాలయంలో శ్రీ దుర్గా దేవి మాత విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమానికి మల్కాజిగిరి పార్లమెంటు ఇంచార్జ్ సునీత మహేందర్ రెడ్డి దంపతులను, జిహెచ్ఎంసి మేయర్ గద్వాల విజయలక్ష్మి ని కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు గాదె శివ చౌదరి వారి నివాసంలో మర్యాదపూర్వంగా కలిసి వారిని ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో దీన్ దయాల్ నగర్ కాలనీ అధ్యక్షుడు పాత విజయభాస్కర్ రెడ్డి, జనరల్ సెక్రటరీ హరి ప్రసాద్ నాయుడు, కాలనీ వాస్తవ్యులు, ఆలయ కమిటీ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# డ్రైవర్ జితేంద్ర కి రావలసిన వేతనం ఇప్పించిన బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి



**కూకట్ పల్లి, మే 27 (క్రైమ్ మిర్రర్) :**మేడ్చల్ నియోజకవర్గంలోని పూడూరు లో" బాలాజీ ట్రాన్స్ పోర్ట్"లో జితేంద్ర అనే డ్రైవర్ గత కొన్ని సంవత్సరాలుగా డీసీఎం డ్రైవర్ గా పని చేయడం పనిచేస్తున్నాడు. కొన్ని అనివార్య కారణాల వల్ల ఓనర్ హర్షవర్ధన్ డ్రైవర్ జితేంద్ర నీ డ్యూటీ లో నుంచి తీసివేశాడు. "బాలాజీ ట్రాన్స్ పోర్ట్" లో ఓనర్ హర్షవర్ధన్, జనవరి, ఫిబ్రవరి రెండు నెలల మొత్తం వేతనం 45 వేల రూపాయలు ఇవ్వాల్సి ఉండగా అవి ఇవ్వకుండా డ్రైవర్ జితేంద్ర ని ఇబ్బంది పెడుతూ రావలసిన మొత్తం వేతనం ఇవ్వకుండా దుర్భాషలాడి అతని బెదిరించి పంపించేవాడు. అతనికి ఏం చేయాలో అర్థం కాక ఎవరైతే మనకు న్యాయం చేస్తారో అని తోటి డ్రైవర్ మిత్రుల ద్వారా తెలుసుకొని బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి అతని కార్యాలయం వద్దకు వెళ్లి డ్రైవర్ జితేంద్ర కి జరిగిన అన్యాయం గురించి చెప్పుకున్నాడు. ఆ తర్వాత వెంటనే స్పందించిన రవి హుటాహుటిన బాలాజీ ట్రాన్స్ పోర్ట్ ఓనర్ హర్షవర్ధన్ దగ్గరికి వెళ్లి అతని తో మాట్లాడి జితేంద్ర కి రావలసిన వేతనం గురించి మాట్లాడి రావలసిన జనవరి, ఫిబ్రవరి రెండు నెలల వేతనం మొత్తం 45 వేల రూపాయలు డ్రైవర్ జితేంద్ర కి ఇప్పించాడు. డ్రైవర్ జితేంద్ర, మాట్లాడుతూ నాకు న్యాయం చేసిన కార్మిక నాయకుడు రవి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అనిల్, సుదర్శన్, జగన్, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

# మాతృత్వానికి నిలువెత్తు నిదర్శనం మాతా రమాబాయి...!

- **దళిత రత్న అవార్డు గ్రహీత శివరాజ్...!**
- **నవాబ్ పేటలో మాత రమాబాయి నివాళులు...!**

**క్రైమ్ మిర్రర్ / వికారాబాద్ జిల్లా ప్రతినిధి:** రమాబాయి అంబేద్కర్‌ను మహిళలు ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని దళితరత్న అవార్డు గ్రహీత శివరాజ్ అన్నారు.మంగళవారం రమాబాయి వర్ధంతిని పురస్కరించుకొని వికారాబాద్ జిల్లా నవాబుపేట మండల కేంద్రంలోని మహనీయుల విగ్రహాల వద్ద మండల అంబేద్కర్ సంఘ నాయకుల ఆధ్వర్యంలో నిర్వహించి ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా దళిత రత్న అవార్డు గ్రహీత శివరాజ్ మాట్లాడుతూ దళిత జనోద్ధరణ కోసం భర్త అంబేద్కర్ చేసిన ప్రయాణంలో కుటుంబ సంక్షేమం కూడా పట్టించుకోకుండా ఆయన వెంటే ప్రయాణించిన గొప్ప మాతృమూర్తి రమాబాయి అని కొనియాడారు.మన అమ్మ కేవలం నవమాసాలు మోసి పురిటినొప్పులు పడి మనకు జన్మనిస్తే, ఆ దంపతులిద్దరూ మన జీవితాల్లో స్వేచ్ఛ సమానత్వం సౌభ్రాతృత్వంతో పునర్జన్మను ప్రసాదించారని తెలిపారు.ఈ భూమ్మీద నేను ఎవరికైనా రుణపడి ఉన్నాను అంటే అది కేవలం నా భార్య రమాబాయికే అని అంబేద్కర్ కంటనీరు పెట్టుకున్నారనే విషయాన్ని



గుర్తుచేశారు.ఈ భారతదేశ తలరాతను మార్చిన ప్రపంచ మేధావి, నవ బుద్ధుడు బోధి సత్వ బాబాసాహెబ్ అంబేద్కర్ అంతటి త్యాగమూర్తి మాత రమాబాయి అంబేద్కర్ అని,ఆ తల్లికి ఈ దేశమంతా రుణపడి ఉందని అన్నారు.మహిళలందరూ మాతా రమాబాయిని ఆదర్శంగా తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంగం మండల అధ్యక్షులు ఆనందం,బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ శాంతి కుమార్,భీమ్ ఆర్మీ జిల్లా అధ్యక్షులు కృష్ణ,బిఆర్ఎస్ ఎస్సి సెల్ ప్రధాన కార్యదర్శి సంతోష్,మండల నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# అన్ని దానాల కంటే అన్నదానం గొప్పది: సామినేని ప్రమీల

**కోదాడ మే 27 ( క్రైమ్ మిర్రర్):** కోదాడ: సృష్టిలో అన్ని దానాల కంటే అన్నదానం గొప్పదని కోదాడ మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని ప్రమీల రమేష్ అన్నారు కోదాడ కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకులు సయ్యద్ బాబా పుట్టినరోజు సందర్భంగా పట్టణంలోని స్థానిక శనగల రాధాకృష్ణ దివ్యాంగుల ఆశ్రమంలో అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆమెపాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు అనంతరం మాట్లాడుతూ అన్యం పుణ్యం తెలియని దివ్యాంగుల మధ్య బాబా పుట్టినరోజు జరుపుకోవడం అభినందనీయమని తెలిపారు బాబా అనేక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ నిరుపేదలను ఆదుకుంటూ తన దయాగుణాన్ని చాటుకుంటన్నారని తెలిపారు ప్రతి ఒక్కరూ పుట్టినరోజు సందర్భంగా జరుపుకునే వేడుకలకు లక్షల రూపాయలు ఖర్చు చేసే దానికంటే దివ్యాంగులకు ఒక రోజు అన్నదానం చేయటం ఎంతో పుణ్యమని తెలిపారు కోదాడ ప్రాంతంలో శుభకార్యాలయాలను దివ్యాంగుల మధ్య జరుపుకుంటే వారికి ఒకరోజు భోజనం పెట్టే వారవుతారని అది పుణ్యకార్యము అని తెలిపారు అలాగే అన్నదాత సైద్ బాబా మాట్లాడుతూ తన సంపాదనలో కొంత భాగం సేవా కార్యక్రమాలకు కేటాయిస్తూ నిరుపేదలను ఆదుకుంటున్నానని అలాగే దివ్యాంగుల ఆశ్రమ అభివృద్ధికి తన పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ వార్డు కౌన్సిలర్లు మదర్ సాహెబ్ తిప్పిరి శెట్టి సుశీల రాజు, కైలాస్వామినాయక్ కోదాడ పట్టణ ముస్లిం మైనారిటీ ఉపాధ్యక్షులు %ాఖ% నజీర్ ఆశ్రమం నిర్వాహకులు శనగల రాధాకృష్ణ సిబ్బంది దివ్యాంగులు పాల్గొన్నారు





# ప్రేమ విఫలమైందని యువకుడు ఆత్మహత్య...!



**క్రైమ్ మిర్రర్ వికారాబాద్ జిల్లా ప్రతినిధి:** ప్రేమ విఫల మైందని ఓ యువకుడు ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన వికారాబాద్ జిల్లా నవాబ్ పేట్ మండలం చిట్టిగిద్ద గ్రామంలో చోటుచేసుకుంది. పోలీసుల కథనం మేరకు..చిట్టిగిద్ద గ్రామానికి చెందిన బక్కని యేసు కుమారుడు సంధిఫ్(22) ప్రేమ విఫలమైందని తీవ్ర మనస్థాపానికి గురై సోమవారం సాయంత్రం తమ పొలంలో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు.విషయం తెలుసుకున్న ఎస్ఐ అరుణ్ కుమార్ సిబ్బందితో కలిసి సంఘటనా స్థలానికి చేసుకుని చెట్టుమీద నుంచి సంధిఫ్ మృతదేహాన్ని కిందికి దించి పోస్టుమార్టం నిమిత్తం వికారాబాద్ ప్రభుత్వాస్పత్రికి తరలించారు.మృత్యుడి తండ్రి ఏసు పిర్యాదు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ అరుణ్ కుమార్ తెలిపారు.

# నేల ఆరోగ్యమే పంట దిగుబడికి మూలం...!

- **భూసార పరీక్షలపై రైతులకు అవగాహన కార్యక్రమం...!**
- **ప్రతి రైతు సీజన్ ఆరంభంలో మట్టి పరీక్షలు చేయించుకోవాలి...!**
- **నవాబుపేట్ మండల వ్యవసాయ అధికారిని జ్యోతి...!**

**క్రైమ్ మిర్రర్ వికారాబాద్ జిల్లా ప్రతినిధి:** నేల ఆరోగ్యమే పంట ఆరోగ్యానికి మూలమని నవాబుపేట మండల వ్యవసాయ అధికారిని జ్యోతి అన్నారు. మంగళవారం వికారాబాద్ జిల్లా నవాబుపేట మండలం ఎల్లకొండ గ్రామంలోని రైతు వేదికలో భూసార పరీక్షలపై రైతులకు అవగాహన కల్పించే కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి మాట్లాడారు.వ్యవసాయ పంటలు సాగు చేసే ప్రతి రైతు తప్పనిసరిగా సీజన్ ఆరంభంలో మట్టి పరీక్షలు చేయించుకోవాలని చెప్పారు.భూసార పరీక్షలతో మట్టిలో పోషకాల స్థాయి తెలుసుకొని అవసరమైన ఎరువుల మోతాదు నిర్ణయించుకోవడంతో పాటు పర్యావరణ కాలుష్యం నివారించుకోవచ్చని అన్నారు.నేలలో పోషకాలు సక్రమంగా ఉన్నప్పుడు మాత్రమే పంట దిగుబడి ఆశించిన విధంగా వస్తుందన్నారు. విత్తనాలు ,రసాయన కొనుగోలు చేసినప్పుడు రైతులు తప్పనిసరిగా రసీదులు భద్రపరిచి ,ఏదైనా సమస్యలు వచ్చినప్పుడు వ్యవసాయ అధికారులను సంప్రదించాలని తెలిపారు. అనంతరం రైతుల పొలంలో భూసార పరీక్షల నిమిత్తం మట్టి నమూనాలను సేకరించారు.ఈ కార్యక్రమంలో ఏఓలు రమాదేవి,ఆదిల్,పవన్, మల్లేష్,రైతులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వం ఆసుపత్రిలో వైద్య సేవలు అందించాలి...!

- ఆస్పత్రిలోకి కావాల్సిన సౌకర్యాలపై ప్రతిపాదనలు సిద్ధం చేసి సమర్పించాలి...!
- ప్రభుత్వ ఆసుపత్రి నిర్వహణ,మౌలిక వసతులు కల్పన పై అధికారులు,సిబ్బందితో కలెక్టర్ సమీక్ష..!
- వికారాబాద్ ఏరియా ఆసుపత్రిలో పరిసరాలను..వివిధ విభాగాల గదులను పరిశీలించిన కలెక్టర్...!
- చిన్న చిన్న సమస్యలతో రోగులకు అసౌకర్యం కలగకుండ జాగ్రత్తలు తీసుకోవాలి...!
- జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్...!





**క్రైమ్ మిర్రర్/వికారాబాద్ జిల్లా ప్రతినిధి:** ప్రైవేటు ఆసుపత్రులకు దీటుగా ప్రభుత్వం ఆసుపత్రిలో వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ ప్రతీ క్ జైన్ అన్నారు.మంగళవారం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో వైద్యాశాల నిర్వహణ,మౌలిక వసతులు కల్పన తదితర అంశాలపై వైద్య అధికారులు,సిబ్బందితో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆసుపత్రి నిర్వహణ ప్రజలకు సౌకర్యవంతంగా ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.రోగులకు సౌకర్యవంతంగా ఉండేలా కౌంటర్లను ఏర్పాటు చేయాలన్నారు.ఆసుపత్రికి వచ్చే రోజులకు ఆహ్లాదం అధికంగా ఉండే విధంగా ఆవరణలో మంచి మొక్కలతో సుందరీకరణ చేపట్టాలని కలెక్టర్ సూచించారు.ప్రతి బ్లాక్ లో అందుబాటులో ఉండే వివిధ విభాగాల వైద్యుల వివరాలు ఉండే విధంగా సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలని కలెక్టర్ అధికారుల సూచించారు. చిన్న చిన్న సమస్యలతో రోగులకు అసౌకర్యం కల్పించకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.ఆసుపత్రిలో కావలసిన సౌకర్యాలపై ప్రతిపాదనలు సిద్ధం చేసి సమర్పించాలని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి, ఏరియా ఆసుపత్రులలో బ్లాక్ ల వారీగా ప్రతి గదికి (సంఖ్య) నంబరింగ్ చేయాలని కలెక్టర్ అధికారులు సూచించారు.ఆస్పత్రుల్లో గోడల పైన పోస్టర్లను ప్రదర్శించకుండా ఆసుపత్రి ఆవరణ శుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆయన అధికారుల సూచించారు. పట్టణ కేంద్రంలోని ఏరియా ఆసుపత్రి ఆవరణలో ఉన్న మార్చురీ (శవాల గది) ని విస్తీర్ణం చేసి మరమ్మత్తు పనులు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని పంచాయతీరాజ్ శాఖ ఇఇ ఉమేష్ ను ఆదేశించారు.ఏరియా ఆసుపత్రికి పూర్తిగా శుభ్రం చేసి వైట్ వాష్ చేయించాలని కలెక్టర్ తెలిపారు.అనంతరం ఏరియా ఆసుపత్రిలోని పరిసరాలను అదేవిధంగా వివిధ విభాగాల గదులను కలెక్టర్ పరిశీలించారు.ఈ కార్యక్రమంలో వైద్య కళాశాల ప్రిన్సిపల్ మల్లిఖార్జున్,జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ రామచందర్ రావు,డిసిహెచ్ఎస్ డాక్టర్ ఆనంద్,వైద్య అధికారులు, తదితరులు ఉన్నారు.

# బాణోత్ మదన్ లాల్ మృతి తీవ్ర దిగ్భ్రాంతిని కలిగించింది

- మదన్ లాల్ మృతి పార్టీకి, బడుగు బలహీన వర్గాలకు తీరని లోటు
- మదన్ లాల్ భౌతిక కాయానికి నివాళ్లు అర్పించిన మాజీ ఎంపీ నామ, మాజీ ఎమ్మెల్యే సండ్ర

**ఖమ్మం మే27( క్రైమ్ మిర్రర్ ప్రతినిధి):** వైరా మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి బాణోత్ మదన్‌లాల్ మృతి తనకు తీవ్ర దిగ్భ్రాంతిని కలిగించిందని బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు తెలిపారు. మంగళవారం నాడు ఖమ్మం నగరం లోని కవిరాజ్ నగర్ నందు ఉన్న మదన్ లాల్ నివాసానికి వెళ్లి ఆయన భౌతికకాయానికి సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య తో కలిసి పూల మాల వేసి ఘనంగా నివాళ్లు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం మీడియా తో ఆయన మాట్లాడుతూ రాజకీయాల్లోకి వచ్చిన నాటి నుండి ప్రజా సమస్యల పై పోరాటం చేసిన నాయకుడు మదన్ లాల్ అన్నారు. గెలిచిన, ఓడిన ప్రజల పక్షాన నిలబడ్డారని పార్టీలో క్రియాశీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు. రాజకీయాల్లో ఆయన పనితీరు అందరికీ ఆదర్శంగా నిలిచిందని కొనియాడారు. మదన్‌లాల్ తో ఉన్న అనుబంధాన్ని గుర్తుంచేసుకుంటూ ఆయన నియోజకవర్గ ప్రజలకు చేసిన సేవలు మరువలేనివని, ఆయన మృతి పార్టీకి, బడుగు బలహీన వర్గాలకు తీరని లోటని నామ పేర్కొన్నారు. ఎమ్మెల్యే గా వైరా నియోజకవర్గంలో మదన్‌లాల్ అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని గుర్తుచేశారు. ఆయన ఎప్పుడు ప్రజల మధ్య ఉండే నాయకుడిగా పేరుగాంచారని, ఎల్లప్పుడూ ప్రజలకు, పార్టీ శ్రేణులకు అందుబాటులో ఉండేవారని తెలిపారు. నియోజకవర్గంలో సామాజిక న్యాయం కోసం ఎంతో పోరాడిన మదన్‌లాల్, గిరిజనుల సమస్యలపై ప్రత్యేకంగా శ్రద్ధ వహించారని అన్నారు. ప్రజల సంక్షేమం కోసం ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని అన్నారు. చివరి దాకా పార్టీ పట్ల నిబద్ధతతో ఉన్నారని నామ తెలిపారు. మదన్ లాల్ మృతి పట్ల వారి కుటుంబ సభ్యులకు, అనుచరులకు, అభిమానులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నానని నామ అన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో నామ వెంట బిఆర్ఎస్ నాయకులు తాళ్లూరి జీవన్ కుమార్, వైరా బిఆర్ఎస్ రూరల్ మండల పార్టీ అధ్యక్షులు బాణాల వెంకటేశ్వర్లు, దిశా కమిటీ మాజీ సభ్యులు, మాజీ ఎంపిపి కట్టా కృష్ణార్జునరావు, మాజీ ఎంపీపీ సామినేని హరి ప్రసాద్, వైరా మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు, మోరంపూడి ప్రసాదరావు, గొడ్డేటి మాధవరావు, బత్తుల శ్రీను, వాకదాని కోటేశ్వరరావు, ఏదునూరి శ్రీను, పాల్వంచ రాజేష్, సరిపూడి గోపి సందేశ్, రేగళ్ల కృష్ణ ప్రసాద్, రాంబాబు, నరేష్ తదితరులు ఉన్నారు.





# ఆరుతడి పంటల సాగుపై అవగాహన.

**మర్రిగూడ(క్రైమ్ మిర్రర్):-** మండలంలోని రైతు వేదిక నందు అగ్రికల్చర్ అధికారులు ఆరుతడి పంటలు పై అవగాహన సదస్సును నిర్వహించారు.. వరికి బదులుగా ప్రత్యామ్నాయ పంటలు, పంట మార్పిడిపై కల్పించే అవగాహన సదస్సుకు మునుగోడు డివిజన్ వ్యవసాయ సహాయ సంచాలకులు, మర్రిగూడ మండల స్పెషల్ ఆఫీసర్ బి.వేణుగోపాల్ హాజరై మాట్లాడారు. వరి, పత్తి ప్రత్యామ్నాయంగా కంది, పెసర మినుము, మొక్కజొన్న సాగు చేయడం ద్వారా భూసారం పెంచుకోవడంతో పాటు, రైతులు విత్తనాలు ఎంపిక చేసేటప్పుడు అధిక దిగుబడి రకాలు ఎంచుకోవడం ద్వారా, మంచి దిగుబడి సాధించి మంచి లాభాలు పొందవచ్చని వివరించారు. అలాగే ఒక ఎకరం వరికి సరిపోయే నీరుతో, ప్రత్యామ్నాయ పంటలు నాలుగెకరాలు సాగు చేయొచ్చని, పంట మార్పిడి చేయడం వలన భూమిలో పోషక విలువలను పెంపొందించవచ్చాన్నారు.. అంతేగాక ప్రతి రైతు ఫార్మర్ రిజిస్ట్రీ చేయించుకోవాల్సిందిగా, తెలిపారు.. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఎం.సహస్, వ్యవసాయ విస్తరణ అధికారులు పి.విజయ్ కుమార్, జి.సుజాత, శ్రీలత, నాగస్వాతి, అరుణ, రైతులు పాల్గొన్నారు..

# 11 వ ప్రపంచ యోగా దినోత్సవం

**సంస్థాన్ నారాయణపుర్, మే 27(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపుర్ మండల కేంద్రంలో 11 వ ప్రపంచ యోగా దినోత్సవం లో భాగంగా కేంద్ర ప్రభుత్వం ప్రకటించినటువంటి యోగా థీమ్ వన్ ఎర్త్ వన్ హెల్త్ అనే నినాదం తోటి యోగ 2025 జూన్ 21 నిర్వహించాలని అందులో భాగంగా మంగళవారం గ్రామపంచాయతీ కమ్యూనిటీ హాల్ వద్ద యోగ యొక్క ప్రాముఖ్యతను ఆయుర్వేదిక్ డిస్పెన్సరీ నారాయణపుర్ మెడికల్ ఆఫీసర్ ఏ కవిత ఆధ్వర్యంలో కమ్యూనిటీ హాల్ వద్ద ఉన్నటువంటి ప్రజలకు వయోవృద్ధులకు యువకులకు వివరించడం జరిగినది. కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్నటువంటి యోగ దినోత్సవాల్లో భాగంగా ప్రతి ఒక్కరూ యోగా చేస్తూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని అక్కడ ఉన్నటువంటి ప్రజలకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ పి కవిత, పంచాయతీ కార్యదర్శి పగిళ్ల శ్రీనివాస్, యోగ ఇన్స్ట్రక్టర్లు సిలువేరు సైదులు,ఝాన్సీ,ఆశ వర్కర్ సరిత, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.





# పారిశుద్ధ్య కార్మికుల భద్రత కోసం నమస్తే పథకం

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్) :**నేషనల్ యాక్షన్ ఫర్ మెకనైజ్డ్ శానిటేషన్ ఎకోసిస్టమ్ పథకం పారిశుధ్య కార్మికుల భద్రత, గౌరవాన్ని మెరుగుపరిచే లక్ష్యంతో ఏర్పర్చిన కార్యక్రమంలో భాగంగా బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్లో అవగాహన సదస్సు వర్క్ షాప్ ఏర్పాటు నిర్వహించనైనది. ఈ కార్యక్రమంలో బడంగ్ పేట్ మున్సిపల్ కమీషనర్ సరస్వతి నమస్తే కార్యక్రమాలలో భాగంగా జెన్ రోబోటెక్, కేరళ సంస్థ వారు కార్యక్రమాన్ని ఉద్దేశించి సానిటేషన్ సంబందించి మౌలికారణ మరియు రక్షణ చర్యలు సిబ్బంది సంక్షేమం గురించి మాట్లాడుతూ ఇట్టి కార్యక్రమంలో సానిటేషన్ సిబ్బందికి యొక్క ఆరోగ్య పరమైన సేఫ్టీ కిట్స్ సేఫ్టీ ఎక్యుమెన్స్ హెల్త్ ఇన్సూరెన్స్ సబ్సిడీ మరియు వృత్తిపరమైయన అంశాలపై అవగాహన, సఫాయి వర్కర్స్ కు పిపిఈ కిట్స్ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్యాంసుందర్, మేనేజర్ నాగేశ్వర రావు, డిప్యూటీ ఈఈ వెంకన్న, రెవెన్యూ ఆఫీసర్ వేణు గోపాల్, శానిటర్ ఇన్స్పెక్టర్ వంకాయల యాదగిరి సానిటరీ, ఈఈ మౌనిక, హనుమంతు, భాగ్యలత, సానిటేషన్ జవాన్లు, కామాటి, కార్యాలయ సిబ్బంది, వార్డు అధికారులు పాల్గొన్నారు.

# భారతదేశానికి చాచా నెహ్రూ చేసిన సేవలు ఎన్నటికి మరువలేనివి

- తెలంగాణ రాష్ట్ర ఎన్ ఎస్ యు ఐ నాయకుడు గొల్ల జాన్

**కుత్బుల్లాపూర్, మే 27 (క్రైమ్ మిర్రర్) :** భారత మొదటి ప్రధాని స్వర్గీయ పండిత్ జవహర్ లాల్ నెహ్రూ వర్ధంతి సందర్భంగా, తెలంగాణ ఎన్ ఎస్ యు ఐ ఆధ్వర్యంలో గాజులరామరం కేర్ %ఽ% లవ్ అనాథాశ్రమంలో పిల్లలతో కలిసి ఆయన చిత్రపటానికి నివాళులర్పించి, పండ్లు, బిస్కెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఎన్ ఎస్ యు ఐ నాయకుడు గొల్ల జాన్ మాట్లాడుతూ జవహర్ లాల్ నెహ్రూ దేశాన్ని అభివృద్ధి వైపు తీసుకెళ్లిన నాయకుడని, బ్రిటిష్ వారు దేశాన్ని పూర్తిగా దోచుకున్న తర్వాత భారతదేశానికి స్వాతంత్రం వచ్చిన తర్వాత మొదటిసారి ప్రధానమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన నెహ్రూ భారత దేశంలో ఎన్నో విప్లవాత్మక నిర్ణయాలు తీసుకొని దేశాన్ని అభివృద్ధి వైపు నడిపించారాని అన్నారు. పంచవర్ష ప్రణాళిక ద్వారా ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేశారని ఆయన అన్నారు. నెహ్రూ భూపునఃపంపిణి విధానాన్ని అనుసరించడంతో పాటు నీటిపారుదలకు కాలువలు త్రవ్వించడం, ఆనకట్టలు కట్టించడం, వ్యవసాయ ఉత్పత్తి పెరుగుదలకు ఎరువుల వాడకాన్ని ప్రోత్సహించడం వంటి కార్యక్రమాలు చేపట్టారాణి ఆయన తెలిపారు. ఎయిమ్స్, ఐఐటీ లు, సి.ఎస్.ఐ.ఆర్ ల్యాబ్లు, అంతరిక్షం, అణు కార్యక్రమాలు వంటి సంస్థలు నెహ్రూ దృష్టి మూలంగా వచ్చాయని, నెహ్రూ విధానాలను ఆశయాలను కాంగ్రెస్ పార్టీ నాయకులు అందిపుచ్చుకొని ముందుకు వెళ్లాలని ప్రజలకు తెలియజేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జాయింట్ సెక్రటరీ కుందన్ యాదవ్, రాష్ట్ర నాయకుడు పృధ్వీ రాజ్, ఎన్ ఎస్ యు ఐ నాయకులు జీవన్ రాథోడ్, ఉదయ్, నవీన్ గౌడ్, దేవేందర్, సాద్విక్ తదితరులు పాల్గొన్నారు.




# సరిహద్దు భద్రతకు జవాన్ – ఆహార భద్రతకు కిసాన్

- దేశ రక్షణలో జవాన్, దేశ పోషణలో కిసాన్
- ఒకరిది భూమి కోసం సాహసం, మరొకరిది భూమితో సహవాసం
- సైనికుడు సరిహద్దుల్లో విపత్కర పరిస్థితుల్లో అయినవారిని ఆత్మీయులను వదిలి శత్రువులపై నిరంతరం యుద్ధం చేస్తే ..
- రైతు పుడమి ఒడిలో ప్రకృతి బడిలో విత్తనాలనే అక్షరాలతో స్వేదం విడిచి సాగు యుద్ధం సాగిస్తాడు. దేశానికి నిస్వార్థంగా సేవ చేసే ఈ ఇద్దరి ప్రస్థానం అందరికి ఎంతో గర్వకారణం

**ఆపరేషన్ సింధూర్ - సలాం సైనికా**

**అనంతపూర్, మే 27(క్రైమ్ మిర్రర్):** ఇటీవల పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత సైన్యం ఆపరేషన్ సింధూర్ ద్వారా ఉగ్ర మూకలను మట్టు పెట్టింది. ఈ ఆపరేషన్ లో మురళి నాయక్ లాంటి జవాన్లు ప్రాణాలను పణంగా పెట్టి, దేశభద్రత కోసం పోరాడిన విధానం చేసిన త్యాగం మాటల్లో చెప్పలేనిది. ఇంకా ఎంతో మంది మహిళ సైనికులు కూడా యుద్ధ భూమిలో వారి తెగువను చూపిస్తున్నారు వీరందరి ధైర్య సాహసాలు ఎందరికో స్ఫూర్తి దాయకం ఇలాటి ఎన్నో సందర్భాల్లో, ఎంతో మంది ప్రాణాలు కోల్పోయినా కూడా దేశ రక్షణ కోసం ముందుండి నిలబడే ఒకే ఒక్కరు సైనికులు



**జవాన్ - సరిహద్దుల సంరక్షకుడు**

సైనికుడి జీవితం త్యాగానికి, క్రమశిక్షణకు నిదర్శనం, వున్న వూరినీ అయిన వారిని అందర్నీ వదిలేసి దేశ రక్షణకు ముందుండి. ఎండకు వానాకు మంచుకు తట్టుకుని ఎన్ని కఠోర పరిస్థితులు వచ్చినా యుద్ధం వచ్చినా వెనక్కి తగ్గకుండా దేశపు ప్రతి అంగుళాన్ని కాపాడేందుకు నిద్రలేని రాత్రులు గడుపుతూ. దేశ భద్రత కోసం తన ప్రాణాన్ని తృణప్రాయంగా త్యాగం చేసే ధైర్య వంతుడు జవాన్

**కిసాన్ - దేశానికే అన్న ప్రధాత**

రైతు దేశ ప్రజల కడుపు నింపే దేవుడు. అతని చేతుల్లోనే అందరి జీవితం, అతడు స్వేదం చిందించి సేద్యం చేస్తేనే అందరికి ఆహారం.వాతావరణ మార్పులు, ప్రకృతి వైపరీత్యాలు,పెరిగిన పెట్టుబడి ఖర్చులు, ధరల లేమి లాంటి ఎన్నో ఒడిదొడుకులను ఎదుర్కొంటూ, దేశానికి ఆహారాన్ని అందించేందుకు రైతు నిత్యం కృషి చేస్తాడు. అతని శ్రమకి వెలకట్టలేము

**జవాన్ - కిసాన్: దేశానికి మూల స్తంభాలు**

సైనికుడు లేకపోతే దేశం శత్రువుల ఆక్రమణలోకి వెళుతుంది. అన్నదాత లేకపోతే ప్రజలు ఆకలితో అలమటించాల్సి పరిస్థితి.



ఒకరు దేశానికి రక్షణ గోడగా నిలిస్తే, మరొకరు దేశానికి కావలసిన ఆహారాన్ని అందిస్తాడు. ఇద్దరూ దేశానికి వెలకట్టలేని సంపద వారిని గౌరవించుకోవడం, వారి పట్ల బాధ్యతగా ఉండడం అందరి కర్తవ్యం

**వారి పట్ల సమాజ బాధ్యత**

దేశం వీరి మీద ఆధార పడినప్పుడు , దేశం కోసం వీరు ఎంతో చేస్తున్నపుడు, అందరూ కూడా వారి పట్ల బాధ్యతగా ఉండాలి. జవాన్లకు గౌరవం ఇవ్వడం, వారికి ఆర్థిక భరోసాను, భద్రతను కల్పించడం, వారి ఆస్తులకు రక్షణ కల్పించడం, వారి కుటుంబాలకు భరోసానివ్వడం,పింఛన్లు లాంటివి వారి త్యాగాలకు కొంతమేర అయినా ఉపశమనం కల్పిస్తాయి రైతులను గౌరవించడం, వారికి ఆర్థిక భద్రత, పంటలకు మద్దతు ధరలు, రైతు భీమాలు, ప్రభుత్వ రాయితీలు కల్పించడం, రైతులకు పింఛన్లు ఇవ్వడం, రైతు కుటుంబాలకు భరోసా కల్పించడం వంటివి రైతుల ఆర్థికాభివృద్ధికి చేయూత నిస్తాయి ఇవన్నీ సమాజంగా, ప్రభుత్వంగా అందరూ కలసి చేయాల్సిన కనీస బాధ్యత

**జై జవాన్, జై కిసాన్** – నినాదం మాత్రమే కాదు అది భారతదేశపు విధానం, వారి పట్ల దేశ ప్రజలకు వున్న అభిమానం జై జవాన్, జై కిసాన్ జి. అజయ్ కుమార్

# నిర్బంధ పాలన

- సుర్వి యాదయ్య గౌడ్

**సంస్థాన్ నారాయణపూర్, మే 27(క్రైమ్ మిర్రర్):** ప్రజా భవన్ ప్రజావాణి కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి తెలంగాణ సర్పంచ్ల సంఘం జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు సుర్వి యాదయ్య గౌడ్ ఆధ్వర్యంలో గ్రామాలలో అభివృద్ధి పనులు చేసిన సర్పంచుల పెండింగ్ బిల్లులు చెల్లించాలని మంగళవారం ప్రజావాణి కార్యక్రమంలో వినపత్రం అందజేసే కార్యక్రమాన్ని పిలుపునివ్వడం జరిగింది. ఎందుకంటే శాంతియుతంగా గాంధీ మార్గంలో పెండింగ్ బిల్లుల పరిష్కారం ప్రభుత్వం చేయాలని అనేకసార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయిన పరిష్కారం చేయకపోవడంతో సర్పంచులను అర్ధరాత్రి అరెస్టు చేసి నిర్బంధించడం ప్రజాస్వామ్యానికి విరుద్ధంగా పనిచేస్తున్న ప్రభుత్వం అనిపిస్తుంది వినతి పత్రాలు అందజేయడం కూడా ఒక పాపము లాగా రాష్ట్రంలో పాలన కొనసాగుతుంది ఎంతోమంది సర్పంచులు అభివృద్ధి పనులు చేసి గ్రామాలను ఆదర్శంగా తీర్చిదిద్ది అప్పుల



బాధతో ఆత్మహత్యలు చేసుకుని మరణిస్తుంటే ప్రభుత్వానికి చీమకుట్టినట్టు కూడా లేదు ప్రజా పాలన ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు 153 కోట్లు ప్రకటిస్తున్నామని చెప్పి పెండింగ్ బిల్లులు సర్పంచులకు అందలేదు కేవలం కాంట్రాక్టర్లకు ఎస్డిఎఫ్ బిల్లులు విడుదల చేసి అవి సర్పంచుల పెండింగ్ అనడం అన్యాయం అవివేకం అవాస్తవం ఇప్పటికైనా ఈ రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీలలో తీర్మానాలు ఎంబీ రికార్డ్ చేసి ఏఈ డిఈ తో రికార్డ్ చేయించి చెక్ మేజర్ చేయించి ఉన్నవి వాటిని వెంటనే గ్రామ పంచాయతీలకు స్టేట్ ఫైనాన్స్ ఎస్ఎఫ్సి నిధులు ప్రభుత్వం విడుదల చేయాలని పలుసార్లు కోరిన మా పరిష్కారం చూపకపోవడంతో పైగా అరెస్టులు చేయడం సిగ్గుమాలిన చర్య ఇప్పటికైనా ప్రభుత్వం పంచాయతీరాజ్ మంత్రి సీతక్క పెండింగ్ బిల్లులపై సమీక్ష సమావేశం పెంచాలని కోరుతున్నాం.

